తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్
గురువారం
15 జనవరి 2026
పేజీలు : 08

# సంబరాల సంక్రాంతి నేడే

- గంగిరెద్దుల విన్యాసాలు
- రంగురంగుల ముగ్గులతో నిండనున్న ముంగిళ్లు
- కైట్ ఈ ఫెస్టివల్ కు ప్రత్యేకం


**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా నేడు (గురువారం) సంక్రాంతి సంబురాలు కన్నుల పండువగా జరుపుకోనున్నారు.. భోగి మంటలతో మొదలై మూడు రోజుల పాటు జరుగనున్న ఈ పండుగను ఎంతో ప్రత్యేకతగా చెప్పుకుంటారు.. గంగిరెద్దుల విన్యాసాలు, ముంగిళ్ల నిండా రంగురంగుల ముగ్గులు, కైట్ ఎగురవేయడం ఆకర్షణగా నిలుస్తాయి.. పిండివంటల ఘుమఘుమలు నోరురిస్తాయి.. సంక్రాంతికి నెల రోజుల ముందే సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశిస్తాడు.. అప్పటి నుంచి పండుగ నెల ప్రారంభమవుతుంది. రంగు రంగు ముగ్గులతో ధనుర్మాసానికి స్వాగతం పలుకుతారు ఆడవాళ్లు.. మూడు రోజులపాటు ఇంటి లోగిళ్లు ముగ్గులతో కళకళలాడుతాయి.. మన పెద్దవాళ్లు ఎన్నో ఆరోగ్య సూత్రాలతో తరతరాల నుంచి ఈ ఆచారాలను పాటిస్తున్నారు..**

సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించిన రోజు మకర సంక్రాంతి. ఈ రోజును పవిత్ర పుణ్య దినంగా బావిస్తారు. ఇలాంటి పుణ్య ఘడియలు ఆషాడశుద్ధ ఏకాదశి వరకు ఉంటాయి. కొత్త కుండలో పాలు పొంగించి, కొత్త బియ్యం, కొత్త బెల్లంతో పొంగలి వండుతారు. ఇదే రోజు హరిహరసుతు తనయుడు. కేరళలో వేంచేసిన.. ధర్మశాస్తుడు.. అయ్యప్పస్వామి జ్యోతి రూపంలో భక్తులకు దర్శనమిస్తాడని పురాణాల ద్వారా తెలుస్తుంది. మకరరాశికి అధిపతి శని. అందుకే మకర సంక్రాంతి రోజున శనికి ప్రీతికరమైన నల్ల నువ్వులు బెల్లంతో చేసిన లడ్డూలు గుమ్మడికాయలు దానం చేస్తారు. ఇలా చేస్తే ఆరోగ్యం, సిరిసంపదలు వృద్ధి చెందుతాయని విశ్వాసం. ఈ రోజున ఏ దైవాన్ని పూజించినా, యజ్ఞం చేసినా విశేష ఫలితం ఉంటుందంటారు. జీవింతంలో ఇప్పటి వరకు అనుభవించిన అన్ని పీడలు తొలగి, భోగతో వైభోగం మొదలవుతుంది అంటారు. భోగి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. పెద్దలు, పిల్లలు అందరు వేకువజామునే నిద్ర లేచి కొన్ని రోజులుగా సేకరించిన ఆవు పిడకలు. ఎండు కట్టెలు వేసి భోగిమంటను కాల్చారు. ఈ భోగి మంటల్లో ఇంట్లో పనికిరాని పాత వస్తువులు వేసి భోగిపీడ పోయిందని, కుటుంబమంతా ఈ భోగిమంట చుట్టూ చేరి చలి కాచుకుంటూ పాటలు పాడారు. ఇలా భోగిపీడను వదిలించుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. తర్వాత తలంటు స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి తీపి తిన్నారు.

### నోరూరించేలా పిండి వంటల ఘుమఘుమలు..

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇంటింటా పిండివంటలు చేస్తారు. సకినాలు, గారెలు, బూరెలు, అరిసెలు వంటి రకరకాల

మిగతా 7లో..





# నిజాన్ని నిర్భయంగా రాసే దినపత్రిక జనంసాక్షి

- హనుమకొండ జిల్లాలో జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ
- జనం సాక్షి దినపత్రిక కు పలువురి ప్రశంసలు

హనుమకొండ ప్రతినిధి, జనవరి 14 (జనంసాక్షి) : నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే ఏకైక దినపత్రిక జనం సాక్షి దినపత్రిక అని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే మాజీ మున్సిపల్ చైర్మన్ కొనియాడారు. బుధవారం జనం సాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్దం బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది

వార్త మెయిన్ 7లో

# సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు భారీ ఏర్పాట్లు

- తుది దశకు చేరుకున్న ఏర్పాట్లు
- క్షేత్ర స్థాయిలోనే ఉండి, ప్రతి విభాగం పనితీరును సమీక్షిస్తూ దిశానిర్దేశం చేస్తున్న మంత్రి సీతక్క

హైదరాబాద్ (జనంసాక్షి) : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర-2026కు తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. కోట్లాది భక్తులు తల్లుల దర్శనానికి వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నిటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి మంత్రి సీతక్క మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యం, సుభిక్ష దర్శనం ఆమె ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా మంత్రి సీతక్క నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

వార్త మెయిన్ 3లో







# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బోడ మాణిక్యం తండా గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్, ఎల్లయ్య గూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు, చెరువు కొమ్ము తండా గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, 16 చింతల్ తండా గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్ నాయక్ లు అన్నారు. బుధవారం బోడ మాణిక్యం తండా గ్రామ సర్పంచ్ భూక్య ఉమా మోహన్ నాయక్ కుమారుడు భూక్య జీవన్ నాయక్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ క్రీడలను ఏర్పాటు చేశారు. ఈ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. యువకులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడల ద్వారా స్నేహభావంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడ మాణిక్యం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్, ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, లక్ష్మణ్, రాజు, పవన్, దేవేందర్, సంపత్, బాలకృష్ణ, విష్ణువర్ధన్, అఖిల్, ప్రశాంత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

### చెరువు కొమ్ము తండా గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్



**చెన్నారావుపేట, జనవరి 14( జనం సాక్షి):** బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును చెరువు కొమ్ము తండా గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్ పంపిణీ చేశారు. చెరువుకొమ్ము తండా గ్రామంలోని వాంకుడోత్ తండాకు చెందిన భూక్య కమలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 23 వేలు మంజూరు అయింది. ఆ చెక్కును బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్, వార్డు సభ్యులు రవి, మల్లేష్, బాలాజీ, జయ బాబు, ఈర్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక

### గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బాపునగర్ మాజీ సర్పంచ్ బాదావత్ మంగమ్మ మేగ్యనాయక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాదావత్ రాజేందర్, వార్డు సభ్యులు రాజా, భాస్కర్, భూక్య శారద రాజు, మాజీ వార్డు సభ్యుడు బోడ నరేష్, కొర్ర బాలు, రవి, డప్పు వాగ్య, అంగోతు రాజు, బానోతు మోహన్, హథిరాం, హరిలాల్, బాలు, రామ్ సింగ్, వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు ఆంగోతు రాజశేఖర్, బాదావత్ సంతోష్, గుగులోతు బిచ్చ, భూక్య గోపాల్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మాజీ సర్పంచులు పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, బానోతు లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న సారన్న



**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనం సాక్షి)** వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మల్లికార్జున స్వామి జాతరలో భాగంగా బుధవారం భోగి పండుగ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య మల్లికార్జున స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సారయ్యకు ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం బసవరాజ్ సారయ్యను సత్కరించి సన్మానించారు. అదేవి ధంగా స్వామివారి ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా బసవరాజు సారయ్యను పలువురు కలిసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సారయ్య వెంట ఆయన కుమారుడు బసవరాజు శ్రీమాన్ తదితరులు ఉన్నారు.

# జోరుగా అయినవోలు మల్లన్న జాతర

## బోనాలతో భక్తుల నృత్యాలు

### అన్ని రకాల ఏర్పాట్లు చేసిన సంబంధిత అధికారులు



**వరంగల్ బ్యూరో, జనవరి 14 (జనం సాక్షి)**వర్ధన్నపేట నియోజకవర్గం లోని అయినవోలు మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. సంక్రాంతి నుండి ఉగాది వరకు నిర్వహించే ఈ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది వచ్చి మల్లికార్జున స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా స్వామివారిని భక్తులు దర్శించుకుని తమ మొక్కులు అప్పజెప్పుకున్నారు. అంతకుముందు జాతరకు వచ్చినటువంటి భక్తులు బోనాలు చేసి 14 వేసుకుని అక్కడే ఉన్నటువంటి ఎల్లమ్మ దేవతను దర్శించుకున్నారు. బోనాలతో వచ్చిన మహిళలు శివసత్తులు తమ నృత్యాలతో అందర్నీ అలరించి ఆకట్టుకున్నారు. తమ భక్తి శ్రద్దలను చాటుకున్నారు. రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనమండలి ఉపాధ్యక్షులు బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మాజీ మంత్రి మల్లారెడ్డి తో పాటు పలువురు నేతలు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల భద్రతలో భాగంగా పోలీస్ యంత్రాంగము ఇతర శాఖలు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అదేవిధంగా జాతరలో పారిశుద్ధ్య నిర్వహణ తో పాటు ఇతర సేవలను ఎప్పటికప్పుడు శాఖల అధికా రులు పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

# అమ్మవారిపేట గత జాతర లెక్కలేవి?

### ఉత్సవ కమిటీని ప్రశ్నించిన ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనం సాక్షి)** వరంగల్ నగర సమీపంలోని అమ్మవారిపేట పరిసర ప్రాంతాల్లో గల సమ్మక్క సారలమ్మ గత జాతరకు సంబంధించిన లెక్కలు ఏవని వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత జాతరలో ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చయింది ఏం చేశారు అనే ప్రశ్నలు వేశారు. దీనికి జాతర ఉత్సవ కమిటీ బాధ్యులు ఎవరు స్పందించకపోవడం జరిగింది. గత జాతరైన తర్వాత తనను ఎవరు కలవలేదని, ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయాలో కూడా చెప్పలేదని, తిరిగి ఒక రివ్యూ లాంటిది పెట్టుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేయాలంటే జాతర కమిటీ బాధ్యులు అప్పుడప్పుడు కలిసి ఏమేం అవసరాలు ఉన్నాయో చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికైనా జాతరైన తర్వాత జాతర ఎలా జరిగింది? ఏం జరిగింది, ఎంత ఆదాయం వచ్చింది ఇంకా ఏం అవసరాలు ఇక్కడ శాశ్వతంగా ఏర్పాటు చేయాలి అనే విషయాలను తెలియజేయాలని అన్నారు. రివ్యూ సమావేశం జరుగుతున్న సమయంలో దాదాపు అన్ని శాఖల అధికారులు రాగా ఎండోమెంట్ అధికారులు ఎవరూ రాకపోవడంతో ఎమ్మెల్యే కొంత అసహనానికి గురయ్యారు. ఇదిలా ఉండగా గత జాతర కు సుమారు 6 లక్షలకు పైన ఆదాయం వచ్చిందని తెలిసింది. ఇందులో కేవలం 76 వేలు మాత్రమే ఎండోమెంట్ వారు తమ అకౌంట్లో వేసుకున్నట్లు సమాచారం. మిగిలిన డబ్బులు దేనికి ఎంత ఖర్చు చేశారన్న విషయం కమిటీ బాధ్యులు చెప్పకపోవడం ఇక్కడ ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా జాతర కమిటీ బాధ్యులు జాతరకు వచ్చే ఆదాయాన్ని ఖర్చులను జాతర అనంతరం తెలియచేయాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామంలో గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర సంక్రాంతి పర్వదినం సందర్భంగా భోగి పండుగను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామ ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్ దంపతులు ఆలయ కమిటీ బాధ్యులు పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి సమర్పించారు. అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి అతని భార్యలైన భూదేవి, శ్రీదేవిల దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయం ఆవరణలో గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను గుడి ప్రధాన అర్చకులు శ్రీమన్ రామాచార్యులు, వేద పండితులు భరత్ వాజ్ ల వేదమంత్రోచారణల నడుమ ఘనంగా చేపట్టారు. తదనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను గుట్టపై ఉన్న గుడిలో ప్రతిష్టించగానే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గుడి ముందు ఉన్న ధ్వజస్తంభం, గుట్ట ముందు ఉన్న స్వామి వారి గద్దె వద్ద కోరిన కోర్కెలు తీర్చాలంటూ ముడుపులు కట్టి మొక్కులు సమర్పించుకున్నారు. దీంతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, మాజీ ఎంపీటీసీ పరకాల లక్ష్మీరాజన్న, మాజీ సర్పంచులు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, చీకటి వెంకటేశ్వర్లు, బూరుగు సూరయ్య, మాదారపు శ్రీనివాస్, మంద సోమయ్య, వార్డు సభ్యులు మల్లం సాగర్, పులి కవిత రమేష్, మాదారపు నరసింహులు, ఈసంపెల్లి మమత, కర్నాల అఖిల్, కడగండ్ల ఎల్లమ్మ, కాయితోజు హైమ శ్రీనివాస్, పెరుమాండ్ల సునీత, అనుముల అశోక్, తాడెం ప్రభాకర్, ఈసంపల్లి బిక్షపతి, రాకం వేణు, వన్నాల మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టు వస్త్రాలు పంపిణీ చేసిన నాసిరెడ్డి




**మంగపేట జనవరి 14(జనంసాక్షి)**సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగ అని అలాగేంటి సంక్రాంతి రైతుల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని ఆ దిశగా ప్రభుత్వాల సహకారం, ప్రకృతి కరుణ ఉండాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాసిరెడ్డీ సాంబశివరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధిలో మంత్రి శీతక్క సహకారం మరువలేనిదన్నారు. సంక్రాంతి పర్వదినం వ్యవసాయ రంగానికి ప్రతీకగా రైతులు భావిస్తారని ఈ మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా వివేక ఎక్సిబిట్ , వికాస్ అగ్రి ఫౌండేషన్, వికాస్ ఫర్టిలైజర్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు పట్టు వస్త్రాలను బహూకరించడం జరిగిందని వారన్నారు. అనంతరం గ్రామంలోని రైతులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, కటుకూరు శేషయ్య, ధూళిపాల బాలకృష్ణ, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మొయినుద్దీన్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, జిల్లా పేసా కమిటీ అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు, దొడ్డ భాస్కర్ రమేష్, కృష్ణారెడ్డి, పెండ్యాల హరికృష్ణ, వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు చెట్టుపల్లి తిరుపతిరావు, జడ్డి పూర్ణ ప్రసాద్, నేలపట్ల శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకంతో పేదలకు ఎంతో మేలు

## సర్పంచ్ అల్వాల నర్సింగరావు



**బచ్చన్నపేట జనవరి 14 ( జనం సాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇస్తున్నటువంటి గృహ జ్యోతి పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నరసింహారావు అన్నారు. బుధవారం గ్రామంలో లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం విక్రమార్క మల్లు మంజూరు చేసిన గృహ జ్యోతి పత్రాన్ని లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరు హామీల భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఈ డబ్బులతో పిల్లల చదువులకు, ఆరోగ్యానికి, కుటుంబాలకు నిత్యవసర సరుకుల అవసరాలకు వినియోగించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలు చెల్లించవలసిన 3593 కోట్ల విద్యుత్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమం బాలకిషన్ గౌడ్ . మోహన్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. అజీమ్ . శ్రీను. కరుణాకర్. సత్తయ్య. సామిల్. సిద్దులు. రాజయ్య ఉన్నారు

# వైభవంగా గోదా రంగనాథుడి కళ్యాణోత్సవం

## కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించిన భక్తులు

### కళ్యాణ తంతును జరిపించిన ఆలయ అర్చకులు



**మంగపేట జనవరి 14(జనంసాక్షి)**ప్రతి ఏట సంక్రాంతికి ముందు రోజైన భోగి పర్వదినాన ఆండాళ్ అమ్మవారు శ్రీ రంగనాథ స్వామిల దివ్య కళ్యాణం నిర్వహించడం అత్యంత శుభప్రదం అని వేద పండితులు చెప్పడం తెలిసిందే. అందుకే ప్రతిఏటా భోగి పర్వదినం రోజు శ్రీ గోదారంగనాథుడికి కళ్యాణ మహోత్సవ తంతును నిర్వహిస్తున్నట్లు కమలాపురం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు పాత్రపురం శ్రీనివాసాచార్యులు, వంశికుమార్ ఆచార్యులు తెలిపారు. ముఖ్యంగా ధనుర్మాస ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో వైభవంగా శ్రీ గోదా రంగనాథుడి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు శ్రీనివాసాఆచార్యులు తెలిపారు. స్వామి వారి కళ్యాణ తంతును కన్నులారా చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించారు. అలాగే ఇలాంటి ఒక్కరోజునే శ్రీ వెంకటేశ్వరుడితో గోదాదేవి పరిణయాన్ని చూసే భాగ్యం కలుగుతుందని గోదాదేవి కళ్యాణ మహోత్సవం సాక్షాత్తు తిరుమలలో జరుగుతున్నట్లుగా అనుభూతి కలుగుతుందని భక్తులు పేర్కొన్నారు. అనంతరం కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులు అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గ్రామ సర్పంచ్ లకు శిక్షణ తరగతులు..

## ఈ నెల 19 నుండి 23 వరకు

### చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్..



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** గ్రామా లలో నూతనంగా ఎన్నికైన 30 గ్రామాల సర్పంచులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ బుధవారం తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు గీసుకొండ మండలం గంగదేవిపల్లి లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 సెక్షన్ 16 ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున గ్రామాలలోని సర్పంచులు శిక్షణ తరగతులకు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**శాయంపేట, జనవరి 14 (జనం సాక్షి)**పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్హులైన 57 మంది లబ్ధిదారులకు రూ.57,06,612 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ మరియు వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 32 మందికి రూ.10,50,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, సామాజిక సమానత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శాయంపేట నియోజకవర్గంలో అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమీనాబాద్ బిఆర్ఎస్ నూతన కమిటీ ఎన్నిక

## ప్రకటించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న తెలిపారు. బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులుగా మరాటి రాజు, అమీనాబాద్ గ్రామ యూత్ అధ్యక్షులుగా మురహరి రంజిత్, ఉపాధ్యక్షులుగా నలమాస కృష్ణ, బరిగెల శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా అమ్మ వినోద్, కార్యదర్శిగా కడారి రాకేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శీలం వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి శ్రీను మంగళగిరి రమేష్ మేడి రాకేష్ కంకల రాకేష్ సౌరపు కరుణాకర్ అన్న పవన్ పెంతల రాజవర్ధన్ శీలం నవీన్ లను ఎన్నుకున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని నూతన కమిటీ బాధ్యతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, గ్రామ అధ్యక్షులు నార్లాపురం కడారి సాయిలు,, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి జనవరి 14 (జనం సాక్షి)** :తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు పాల్గొని క్యాలెండర్ ప్రత్యేకతను వివరించారు. అలాగే హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుగుణ సుధాకర్, చౌల రామారావు, హింగే రవీందర్, సురాబ బాబురావు పాల్గొన్నారు. అదేవిధంగా మండల నాయకులు వంకే రాజు, బిక్షపతి, మధుకర్, మాధవరావు, లోనే సతీష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఘనంగా భోగి వేడుకలు...!



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** ఘనంగా భోగి పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున చెన్నారావుపేట మండల కేంద్రంలోని బొడ్రాయి సమీపంలో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భోగి మంటలను ఏర్పాటు చేశారు. అలాగే మహిళలు తమ ఇళ్ళ ముందు రంగుల ముగ్గులను వేశారు. ఈ కార్యక్రమంలో కుండె పోషాలు, కుసుమ రవీందర్, గట్ల కృష్ణయ్య, వల్ల సదయ్య, వనపర్తి మల్లయ్య, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి గ్రామంలో నూతన క్రీడా ప్రాంగణం ప్రారంభం



**మల్హార్,జనవరి 14(జనం సాక్షి)**మండలం లోని ఎడ్లపల్లి గ్రామంలో నూతన క్రీడా ప్రాంగణం, జంగిడి లచ్చయ్య జ్ఞాపకార్థం గ్రామ స్థాయి టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెల్పుల రమేష్, వార్డు సభ్యులు పంతకాని స్నేహా సురేష్, రౌతు భీమయ్య, చెనవేన సుగుణ లక్ష్మణ్, పంతకాని గౌతమీబాపు, తోకల రామ సమ్మయ్య, లావుద్య రవీందర్, మెరుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు జనగామ పోశయ్య, జంగిడి రాధా సమ్మయ్య, జంగిడి నాగేష్, జనగామ లక్ష్మి రాజు, జనగామ శంకర్, బత్తుల రామకృష్ణ, తోట రాజేశ్వర్ రావు, ఎరుకల కాంతి కుమార్, తోట రమేష్, అక్కినవేని మంతయ్య, తొగరి శంకర్, దబ్బేట నాగేష్, అక్కినవేని సమ్మయ్య, పంతకాని వెంకట రాజు, ఇండ్ల మహేందర్, లావుద్య సారయ్య, అజ్మీర శివ, గ్రామ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కనుల పండుగగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం



**పరకాల, జనవరి 14 (జనం సాక్షి):**పరకాల పట్టణంలోని ప్రసిద్ధ రామాలయంలో బుధ వారం రోజున శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో భోగి పండుగ రోజు శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగు తుందని ఆలయ వ్యవస్థాపకులు చిట్టి రెడ్డి సమ్మక్క తెలిపారు. దేవాలయ అర్చకులు రమేష్ ఆచార్యులు శ్రీ గోదా రంగనాథస్వామి వారి కళ్యాణం వైభవోపే తంగా కమనీయంగా జరిపించారు. స్వా మి వారికి ఉదయమే సుప్రభాత సేవతో మొదలై విశ్వక్ సేన,ఆరాధన, పుణ్యావ చనం,రక్ష బంధనం, కన్యాదానం, మాంగ ల్య ధారణ, తలంబ్రాలు..తదితర ఘట్టా లతో స్వామివారి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి తెలి పారు. గోదాదేవి కళ్యాణం ప్రతి సంవ త్సరం అంగరంగ వైభవంగా చేపడుతు న్నట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం శ్రీ గోదారంగ నాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి చేరిన విద్యుత్ మోటార్

### 'జనం సాక్షి' కథనానికి స్పందన..



**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి):** ప్రభుత్వ మంచినీటి బావికి సంబంధించిన విద్యుత్ మోటర్ ఎట్టకేలకు ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరింది. బుధవారం జనం సాక్షి దినపత్రికలో తొలగించిన గ్రామపంచాయతీ విద్యుత్ మోటార్ ఏమైనట్టు..! అనే కథనం ప్రచురితమైంది. దీంతో గ్రామపంచాయతీ సిబ్బంది వెంటనే మేల్కొని విద్యుత్ మోటార్ ను తీసుకువచ్చి గ్రామపంచాయతీలో పెట్టారని వార్డు సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ విద్యుత్ మోటార్ గ్రామపంచాయతీలోనే ఉందని కావాలని కొందరు విద్యుత్ మోటర్ ను అమ్ముకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామస్తులు గమనించాలని ఆయన కోరారు.

# పశు సంపాదన పెంపొందించుకోండి

### ఎంపీ బలరాం నాయక్ . ఎమ్మెల్యే మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 14 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణం లోని శాంతి సేవా రైతు సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని జంతు పశు అందాల పోటీలు బుధవారం నిర్వహించగా డివిజన్ లోని అన్ని మండలాల నుండి రైతులు తమ తమ పశు గేదే ఆవు మేక గొర్రె కోడి పిల్లి కుక్కలను రకరకాల అందాలుగా తయారు చేసి తీసుకురాగా న్యాయం నేతలు ప్రథమ ద్వితీయ తృతీయలుగా పేర్కొనడం జరిగింది కార్యక్రమంలో అతిథులు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . ఎంపీ పోరిక బలరాం నాయక్ పిసిసి అధ్యక్షులు పెండం రామనంద్ జగన్మోహన్ రెడ్డి రైతు సంఘం శాంతి సేన సలహాదారుడు ఎర్ర యాకూబ్ రెడ్డి. వార్డ్ మెంబర్స్ ముల్కల వినోద సాంబయ్య. ఎలికంటి విజయ్ బత్తిని రాజేందర్ .ఏసిపి పుప్పాల రవీందర్ రెడ్డి. శాంతి సేవ రైతు సంఘం అధ్యక్షులు చిలువేరు కుమార స్వామి. అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి. కన్వీనర్ చిలువేరు వెంకటేశ్వర్లు. కొమ్మాలు .బుర్ర మోహన్ రెడ్డి. రేమిడి శ్రీనివాస్ రెడ్డి. తౌటి వెంకట్ నారాయణ చింతల సాంబ రెడ్డి మండల సారంగం భోగిని బోయిని రాజేందర్. చిలువేరు కొమురయ్య చింతల సాంబ రెడ్డి ఓరుగంటి ప్రభాకర్ పశు జంతు గేదె ఆవు గొర్రె పొట్టేలు కోడి మేక లలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులుగా నగదు 4000. 3000 రూపాయలు షీల్డ్ శాల్వాలతో సత్కరిస్తూ నూతన సంవత్సర శాంతి సేన రైతు సంఘం క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ గ్రామాలలో పంట పొలాల ప్రకృతి అభివృద్ధి చేస్తూ పశు సంపాదన ఉత్పత్తి పెంచుతూ పాల ప్యాకెట్ నుండి సామాన్య మానవుడు జీవితంలో ఉపయోగపడే ప్రతి ఒక్క వస్తువు తినే పదార్థాలు గ్రామాలలో తయారు చేసుకోవచ్చుగా భావిస్తూ చేయాలని భావించారు సంఘం 1985 నుండి అంచలంచలుగా ఎదుగుతూ ప్రతి ఒక్క సభ్యుడు 70 లక్షల రూపాయల వరకు ఆర్థిక సదుపాయం కలిగిస్తూ పలు కార్యక్రమాలలో సంఘం ముందుందని అన్నారు

# కాళేశ్వరంలో వైభవంగా గోదా కళ్యాణం



**కాళేశ్వరం , జనవరి 15 , ( జనం సాక్షి ).** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు యాగ్నికులు రామాచార్యులు మరియు ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ , అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ గోదా దేవి రంగ నాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినది. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ధనుర్మాసం సందర్భంగా నెల రోజులు తిరుప్పావై సేవించిన అనంతరం చివరిన భోగి రోజు గోదా కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి దంపతులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాసరెడ్డి దంపతులు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ మహిళలు, భక్తులకు ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది. పాల్గొన్న మహిళలలో ప్రథమ బహుమతిగా గుండోజు మౌనిక, ద్వితీయ బహుమతిగా దూది వర్షిత, తృతీయ బహుమతిగా సౌందర్య ఎంపికయ్యారు. పోటీలో పాల్గొన్న మహిళలందరికి కూడా ఆలయం తరఫున బహుమతుల ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య సలహాదారు గోవిందహరి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ , గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి,జనవరి 14(జనంసాక్షి):**మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన రామారపు యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పదవ తరగతి స్నేహితులు పరామర్శించి వారికి 37000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఎనబోతుల విజయకుమార్,నేరేళ్ళ సురేష్,బత్తిని రాజేష్ ,కీసరీ రాజు,రామారపు సంజీవ,రాగి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## భోగిపండ్లతో చిన్నారికి ఆశీర్వాదం



**చెన్నారావుపేట, జనవరి 14 (జనం సాక్షి):** చిన్నారిని మహిళలు భోగి పండ్లతో ఆశీర్వదించారు. భోగి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేట మండల కేంద్రంలో దొంతి శ్రావణ్ అఖిల దంపతుల కూతురు ఆరాధ్య అనే చిన్నారిని బుధవారం భోగి పండ్లతో స్థానిక మహిళలు తమ ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పద్మ, సుజాత, సరోజన, అనిత, మౌనిక, పాల్గొన్నారు.

## యువతకు వాలీబాల్ కిట్ అందజేత



**పెంచికల్ పేట్ జనవరి, 14(,జనంసాక్షి),**పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన యువకులకు, సర్పంచ్ భక్తు. రాంచేందర్ భోగి పండుగ సందర్భంగా వాలీబాల్ కిట్టును యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ యువత చెడుదారిలో పడకుండా ఉండేందుకు, క్రీడలు ఎంతగానో ఉపయోగ పడుతాయని, అయన అన్నారు . క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడాకారులకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు ఆగడి వెంకన్న, జునగారి వెంకన్న, ఎండి సజీద్, తెల్గా వెంకన్న,నాయకులు గణపురం నాగేష్, బండి ప్రభాకర్, జునగారి మధుకర్, ప్రభాకర్,గణపురం వెంకన్న,రాజు మరియు నాయకులు పాల్గొన్నారు.

# సీఐటీయూ మహాసభలతో నూతన ఉత్సాహం




**రామకృష్ణాపూర్, జనవరి 14(జనంసాక్షి):**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) 17వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను కే.కే.ఓ.సి.లో శుక్రవారం యూనియన్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి మాట్లాడుతూ రానున్న మహాసభల్లో సింగరేణి కార్మికుల సమస్యలపై ప్రభుత్వ, యాజమాన్య విధానాలను సమగ్రంగా చర్చించడంతో పాటు, సమస్యల సాధన కోసం నూతన పోరాట విధానాలను రూపొందించనున్నట్లు తెలిపారు.ఇటీవల యువ కార్మికుల్లో యూనియన్ విధానాలు, కార్మిక సమస్యలపై అవగాహన పెరగడం వల్ల పెద్ద సంఖ్యలో యూనియన్‌లో చేరుతున్నారని, దీని ద్వారా యూనియన్ మరింత బలోపేతం అవుతోందన్నారు. ప్రతి కార్మికుడు ఏదో ఒక యూనియన్‌లో సభ్యత్వం పొందడం ద్వారా కార్మిక సంఘాలను బలపరచి, ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకుని సమస్యలను సాధించుకోవచ్చని సూచించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న సమ్మెను విజయవంతం చేసి, సమ్మె హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రొడక్షన్ పీరియడ్ నెలల్లో ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ అమలు కావడం లేదని, మస్టర్లు 150 లేవనే కారణంతో డిస్మిసల్స్, ఇంక్రిమెంట్ కటింగ్ జరుగుతున్నా గెలిచిన సంఘం పట్టించుకోకపోవడం సరైనది కాదని విమర్శించారు.యూనియన్లను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల లోపు అలవెన్సులపై ఐటీ మాఫీ, సొంతింటి కల, సంస్థ బకాయిలపై ప్రకటన, మారు పేర్ల సవరణ, కారుణ్య నియామకాలు కొనసాగించడం వంటి సమస్యలను పరిష్కరించకపోతే, మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జోరుక వెంకటేష్, ఆర్గనైజర్లు బాసబోయిన కుమారస్వామి, సయ్యద్ అమీర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కల్వల శ్రీనివాస్, సీనియర్ నాయకులు అల్వాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా మహిళలకు లక్ష్మీపూర్‌లో ముగ్గుల పోటీలు

## హాజరైన ఎస్సై భీమినీ సర్పంచ్

**భీమిని జనవరి 14 జనం సాక్షి** భీమిని మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను మాజీ ఎంపీపీ పోతరాజుల రాజేశ్వరిశీరామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు ఆధ్వర్యంలోనిర్వహించారు ముగ్గుల పోటీలలో మహిళలు మరియు అమ్మాయిలు చాలా ఉత్సాహంగా పాల్గొని, ముగ్గులు వేయడం జరిగినది. ముఖ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిని ఎస్ఐ విజయ్ కుమార్ భీమిని సర్పంచ్ బండి శ్రీకాంత్ గౌడ్ మరియు న్యాయ నిర్ణేతలుగా బండి శ్రీవాణి శ్రీకాంత్ గౌడ్ అక్కలపల్లి ఉపసర్పంచ్ రమాదేవి ముక్తేశ్వర్, మహిళా కానిస్టేబుల్లు దీపిక, మహేశ్వరి పాల్గొని విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి పి. భానుమతి, రెండవ బహుమతి పి వైష్ణవి, మూడవ బహుమతి కే. అంజలి లకు మరియు పోటీలలో పాల్గొన్న వారందరికీ కూడా కన్సోలేషన్ బహుమతులను భీమిని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్, ఎస్ ఐ విజయ్ కుమార్ పోతురాజుల రాజయ్య శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్ రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై



**భీమిని జనవరి 14 జనం సాక్షి**భీమి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బుధవారం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాన్ని నడిపి ప్రమాదాలకు కారణకావద్దని సూచించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులతోపాటు ఆటో డ్రైవర్లు బొలెరో వాహన డ్రైవర్లు ఇతర పెద్ద వాహనాలు నడిపే వాళ్ళు కారు నడిపే వాళ్లు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని వాహనానికి సంబంధించిన అన్ని కాగితాలను తమ వెంట ఉంచుకోవాలని ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించుకోవాలని అలాగే రోడ్డుపైన ద్విచక్ర వాహన వాహనదారులు జిగ్జాగ్ రైడింగ్ చేయవద్దని ఇలా డ్రైవ్ చేయడం వల్ల ప్రమాదాలు సంబంధించి మరణించే అవకాశాలు కూడా ఉంటాయని వాహనాన్ని నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా నడపాలని పరిమితికి మించి వేగంగా వాహనాన్ని నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సూచించారు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడితే జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని వాహన చోదకులందరూ ఇది గుర్తుంచుకోవాలని సూచించారు ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పోతరాజుల రాజయ్య లక్ష్మణ్ శ్రీకాంత్ గౌడ్ మహిళా కానిస్టేబుల్ దీపిక మహేశ్వరి ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై అసత్యపు ప్రచారాలు మానుకోవాలి




**పాలకుర్తి, జనవరి 14(జనంసాక్షి)** పాలకుర్తి జెడ్పీటీసీ శ్రీనివాసరావు ఇంటి ప్రహరి గోడను కూల్చివేత ఘటనలో కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి లకు ఎలాంటి సంబధంలేదని, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. బుదవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మం డల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడారు. ప్రభుత్వ భూమిలో ప్రహరి గోడను నిర్మించడం వల్లనే అధికారులు ఆ గోడను. కూల్చి వేస్తే ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డి ఆదేశాలతోనే కూల్చారని. బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తుండడం మానుకోవాలని హితవు పలికారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం తన పని చేసుకోంటుందే తప్ప కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడే ఆలోచన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి లేదని స్పష్టం చేవారు. ఇప్పటికైన బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ అనులుమల మల్లారెడ్డి, సర్పంచు కారుపోతుల శ్రీనివాస్, జల్గం కుమారస్వామి, భూమ రంగయ్య, బొమ్మగాని భాస్కర్, ఎంపీపీ యాకసోమయ్య, మనెమ్మ ఆదినారాయణ, పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# 3వ వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీ



**బెల్లంపల్లి, జనవరి 14, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డులో బుధవారం సంక్రాంతి పండగ సందర్భంగా బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న 100 మందికి కన్సలేషన్ బహుమతులు అందించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ సంక్రాతి పండగని పురస్కరించుకొని ఇలా ప్రజలతో కలిసి ఇలాంటి మంచి కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు నిర్వహించిన బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఎరుకల సుందరయ్య, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, పట్టణ అధ్యక్షులు నునేటి సత్యనారాయణ, యువజన అధ్యక్షులు సబ్బని అరుణ్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు అలీ భాయ్, సీనియర్ నాయకులు గద్దల ధర్మేందర్, మనీ, సాయి, బాలు, రాహుల్, మల్లేష్,నాయకులు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

# భూపాలపల్లి ఆర్టీసీ డిపోమేనేజర్ వినతి

## మహదేవపూర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**మహదేవపూర్: జనవరి 14 (జనం సాక్షి ).** భక్తులుమేడారం జాతర వెళ్ళుటకు మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రత్యేక బస్సుపాయింట్ ఏర్పాటు చేయాలని భూపాల్ పల్లి జిల్లా ఆర్టీసి మేనేజర్ కు మహదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఆధ్వర్యంలో పాలకవర్గం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్న మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి పెద్దంపేట్ సూరారం రాపల్లికోట. ఎనకపల్లి. బొమ్మపూర్. బ్రాహ్మణపల్లి. పలిమెల సర్వాయిపేట్ నీలంపల్లి ముకునూరు దమ్మూర్ సర్వాయిపేట్ పలిమెల. పంకేన లేంకలగడ్డ గ్రామాలకు చెందిన ప్రజలకు ఇబ్బందికలగకుండా మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర వెళ్లేందుకు సౌకర్యార్థం కోసం మహదేవపూర్ మండల కేంద్రములో బస్సు పాయింట్ ఏర్పాటు చేయాలని బుధవారం రోజున మహదేవపూర్ గ్రామపంచాయతీపాలకవర్గం వార్డు సభ్యులు గడ్డంస్వామి. శీర్లవంచ శేఖర్ వినతి పత్రం అందజేశారు. భూపాల్ పల్లి డిపోమేనేజర్ స్పందించి మేడారం జాతరకు బస్సు పాయింట్ ఏర్పాటు చేస్తామని అన్నారని తెలిపారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ సన్మానించిన మండల సర్పంచులు



**భీమిని జనువరి14 జనం సాక్షి**బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామక మైన పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భీమిని మండల కాంగ్రెస్ సర్పంచులు సన్మానించారు పార్టీ గెలుపు కోసం పంచేసిన వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అని ఏం ఎల్ ఎ వినోద్ ఆశీసులతో డైరెక్టర్ పదవి లభించిందని శ్రీనివాస్ గౌనికి డైరెక్టర్ పదవీ ఇచ్చిన ఏం ఎల్ ఏ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిషత్ లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు గాదం లక్ష్మీనారాయణ దుర్గబాయి పెరుగు రవి దశరథ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పర్వతక్రీడలతో మానసికోల్లాసం

**పర్వతగిరి: జనవరి 14 :(ఉదయ అక్షరం)**క్రీడలతో శారీరక ధృడత్వం , మానసికోల్లాసం కలుగుతుందని ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఇస్లావత్ తండా, ధరంసోత్ తండా, మూడు తండా, భూక్యా తండా యువకులు ఉత్సాహంగా పాల్గొని కబడ్డీ ఆడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇస్లావత్ రాజేందర్, మాజీ వార్డు సభ్యులు ఇస్లావత్ రవీందర్, శ్రీనివాస్, ఆయా తండాల యువకులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయికి

## 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో క్రీడల్లో పాల్గొన్న రాకేష్



**ఆత్మకూరు, జనవరి14 (జనం సాక్షి):** హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన న్యాతకాని శంకర్ - వసంత దంపతుల కుమారుడు న్యాతకాని రాకేష్ ఖో-ఖో క్రీడలో విశేష గుర్తింపు సాధించారు. నిరుపేద కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన రాకేష్ 58వ సీనియర్ జాతీయస్థాయి ఖో-ఖో క్రీడల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. కష్టసాధ్య పరిస్థితులను అధిగమించి క్రీడల్లో ప్రతిభ చూపిన రాకేష్ విజయం గ్రామస్థులతో పాటు యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తోంది. అతని క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధన ఈ స్థాయికి చేర్చినట్లు క్రీడావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి డా. తుప్పరి నరసింహస్వామి రాకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# విజేతలకు బహుమతులు అందజేత



**నల్లబెల్లి, జనవరి 14 (జనంసాక్షి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని నారక్కపేట గ్రామంలో నూతన సర్పంచ్ దండెం సంపత్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఈర్ల అఖిల, ద్వితీయ బహుమతి దండెం నికిత, తృతీయ బహుమతి మేకల అస్మిత గెలుచుకున్నారు. కన్సులేషన్ బహుమతులను గుండెకారి తన్మయి, శనిగరం అర్చన, దండెం శిరీష గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సారంగపాణి మాట్లాడుతూ గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దాలని నూతన పాలకమండలికి సూచించారు. న్యాయ నిర్ణేతలుగా కడివెండి వెంకట్ రామ్ నర్సయ్య, ఎండి మహిరున, బంధం వెంకట్ లక్ష్మి, లావణ్య, మహేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరబోయిన రాంబాబు, వార్డు సభ్యులు తిప్పారపు రాంబాబు, గ్రామ నాయకులు కన్నూరి రమేష్, కాగితపు రాజేంద్ర చారి, గుండాల రాజ కొమురయ్య, యాపచెట్టి రమేష్, వక్కల సంతోష్, పెరుమాండ్ల సురేష్, యువ నాయకులు మొట్టే గణేష్, బుడిమే రమేష్, మిడిదొడ్డి సురేష్, అంబరగొండ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లవ్వ ఆలయంలో డీసీపీ పూజలు



**పాలకుర్తి, జనవరి 14(జనంసాక్షి)** మండలంలోని బమ్మెర శివారులోని అలేటి ఎల్లవ్వ ఆలయంలో జనగాం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఎస్సై పవన్కుమార్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ నెల 16 న జరుగనున్న అలేటి ఎల్లవ్వ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయం నలు మూలలు కలియ తిరిగి పరిశీలించారు. భక్తులకు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతరలో దొంగతనాలు జరుగకుండా భక్తులు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు జాతర ప్రశాంతంగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు ఆయన వెంట ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది. ఉన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండించిన

## ఐజేయూ ములుగు జిల్లా ఉప అధ్యక్షుడు గంపల శివకుమార్



**ఏటూరునాగారం,జనవరి 14(జనంసాక్షి).** హైదరాబాద్ లో సీనియర్ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను టీయూడబ్ల్యూజే (ఐ జేయూ) ములుగు జిల్లా ఉప అధ్యక్షుడు గంపల శివకుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాదులో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులను నేరస్తులుగా చూడటం సరికాదని, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ ల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రోడ్ల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, కమ్యూనిటీ హాల్స్ తదితర పనులు ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన భూపాలపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా సహకరించి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా పుల్లూరి రామయ్యపల్లిలో జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, బహుమతులను అందజేశారు.

# పాలకవర్గాన్ని సన్మానించిన మిత్రబృందం



**కడెం: జనవరి 14(జనం సాక్షి)** ఇటీవల స్థానిక ఎన్నికల్లోసర్పంచ్ గా ఎన్నిక కాబడిన లింగాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ మరియు పాలకవర్గాన్ని లింగాపూర్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2006 -07 మిత్రులు అందరూ కలిసి పాలకవర్గాన్ని బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానించారు. లింగాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ గ్రామంలోని జిల్లా పరిషత్ స్కూల్లో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన మిత్రుడిని 2006-07 మిత్ర బృందం అందరూ కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో తన మిత్రుడిని సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ, తమతోపాటు పదవ తరగతి పూర్తి చేసుకుని రాజకీయ రంగంలో చిన్న వయసు నుండి తనదైన పాత్రను పోషిస్తూ, అంతకుముందు గ్రామ ఉపసర్పంచ్ గా పదవి బాధ్యతలను చేపట్టి, నేడు మరో మెట్టు పైకి ఎక్కి గ్రామ సర్పంచ్ స్థాయికి ఎదగడంతో కుమ్మరి రంజిత్ ను మిత్రులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లింగాపూర్ గ్రామ పాలకవర్గాన్ని రంజిత్ మిత్రులు శాలువాలకు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు వార్డు మెంబర్లు మాట్లాడుతూ ఇట్టి సత్కారాన్ని చేపట్టిన 2006-07 పదవ తరగతి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తన గెలుపు పాత్రలో మిత్రులు కూడా భాగమై, ఈ రోజున ఇలా శాలువాతో సత్కరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2006 - 07 పదవ తరగతి విద్యార్థులు, వార్డు మెంబర్లు, పలువురు నాయకులు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 14 ( జనం సాక్షి)** నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 1నుండి 9 వార్డులలో ఇటీవల రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ఎంపీ పోరిక బలరాం నాయక్ . కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందని,ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంలో ప్రతీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేస్తామని అన్నారు. వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ కూడా పూర్తి అవుతాయని అన్నారు. సీసీ రోడ్లు,డ్రైనేజీ లే కాకుండా పార్క్ లు,జంక్షన్స్ అభివృద్ధి పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కార్యకర్తలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

**నిర్మల్ బ్యూరో,జనవరి14,, (జనంసాక్షి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మల్ నగరం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక దివ్య గార్డెన్‌లో సంక్రాంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న గంట తిరుమల్ ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ మాట్లాడుతూ, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణమని, ఈ దినం నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని వివరించారు. భోగి మంటల్లో కాల్చాల్సింది పనికిరాని వస్తువులు కాదని, పనికిరాని ఆలోచనలు, అలవాట్లు, లక్షణాలేనని ఆయన పేర్కొన్నారు. అలాగే నువ్వులు--బెల్లం స్నేహానికి, మాధుర్యానికి, ఐక్యతకు చిహ్నమని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన పద్మనాభ గౌడ్ మాట్లాడుతూ, దేశం కోసం, ధర్మం కోసం, సమాజ సేవ కోసం నిరంతరం పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని తెలిపారు. ఏ సంస్థకూ శత జయంతి ఉత్సవాలు జరుపుకునే అవకాశం రాకపోయినా, ఆర్ఎస్ఎస్ మాత్రం ఆ గౌరవాన్ని సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్కెర పద్మనాభ గౌడ్, జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్, నరేష్, అనిల్, గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గట్టమ్మ తల్లికి శుద్ధి(గుడి మేలుగు)పండగ

**ములుగు,జనవరి14(జనం సాక్షి):** బుధవారం రోజున ఆదివాసీ నాయకపోడు ములుగు గట్టమ్మ తల్లి పూజారుల సంఘం అధ్యక్షులు కొత్త సదయ్య ఆధ్వర్యంలో గట్టమ్మ తల్లి దేవాలయం వద్ద శుద్ధి పండగ (గుడి మెలిగే) ను ఆదివాసి నాయకపోడు గట్టమ్మ పూజారులు వారి కుటుంబం కుటుంబంతో సహా ఉదయాన్నే లేచి ఇంటిల్లిపాది శుభ్రం చేసుకుని ఘటన దేవాలయం వద్దకు చేరి మొదటి మొక్కుల తల్లి పూర్వపు ఘట్టం వద్ద ఆదివాసి నాయక పోడు ఆచార సంస్కృతి సంప్రదాయమూల ప్రకారం పూజలు నిర్వహించి అడవిలో నుండి పాలపోరక తీసుకువచ్చి పందిరి వేసి రంగులు వేసి పసుపు కుంకుమతో బొట్లు బోనాలతో పూర్వపు గట్టమ్మ తల్లిని ఐదుకుండల నీళ్లతో అమ్మవారికి అలంకరణ చేసి శివశక్తులతో గట్టమ్మ తల్లికి కావలసిన నైవేద్యాలు ఏర్పాటు చేసి నేటి నుండి



శుద్ధి పండగను నిర్వహించడం జరుగుతుంది. పూర్వపు ఘట్టమ్మ ను అలంకరించిన అనంతరం ప్రస్తుతం ఉన్న గట్టమ్మ తల్లికి సమ్మక్క- సారలమ్మ గద్దెల చుట్టు గుడి ఆవరణము శుభ్రం చేసి అనంతరం అమ్మవారి అలంకరణ చేసి పూజారులు వారి కుటుంబ సభ్యులు మొక్కులు అప్పజెప్పడం జరుగుతుంది.నేటి నుండి జాతర ప్రారంభమై మేడారం సమ్మక్క సారలమ్మ జాతరతో ముగుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త లక్ష్మయ్య,అరిగెల సమ్మయ్య,ఆకుల మొగిలి,మోట్లపల్లి సరోజన,ఈర్పిరెడ్డి సారక్క,చిర్రా స్వరూప, ఆకుల రఘు,కొత్త రవి,కొత్త నీలయ్య,కొత్త సమ్మయ్య,అరిగెల సంజీవ,అచ్చ రాజు, అచ్చ లక్ష్మణ్,మండపు అర్జయ్య,మండవ సురేష్,కొత్త రాజ్ కుమార్,కొత్త రమేష్,చిర్రా చిరంజీవి,అరిగెల సారయ్య,చిర్రా రాజ్ కుమార్,మోట్లపల్లి స్రవంతి తదితరులు ఆదివాసీ నాయకుడు ప్రధాన పూజారులు పాల్గొనడం జరిగింది.

## సంబురాల ‘సంక్రాంతి’ నేడే

పిండి వంటలు చేసుకుని బంధుమిత్రులతో కలిసి భోజనం చేస్తారు. దీనితో ఆనవాయితీ ఉన్నవారు తమ తమ ఇళ్లల్లో గౌరీ దేవీ రూపంలో గొబ్బెమ్మలను పెట్టి పాటలు పాడి పూజ చేసి ముత్తైదువులకు తాంబాలం ఇస్తారు.

మూడవరోజును కనుము పండుగగా జరుపుతారు. ఇది కర్షకుల పండుగ ఈ రోజు పాడిపంటలను, పశుసంపదలను లక్ష్మీస్వరూపంగా పూజిస్తారు. ఈ పండుగ రోజున ఆడపడుచులు పసుపుకుంకుమలు ఇచ్చి పుచ్చుకుంటారు. సంవత్సరమంతా రైతులకు చేదోడువాదోడుగా ఉండే పశువులను కృతజ్ఞతాపూర్వకంగా ఈ రోజున అలంకరించి పూజిస్తారు. పశువుల కొమ్ములకు రంగులు వేసి అలంకరిస్తారు. నాలుగో రోజు కూడా ముక్కనుమ పండుగను మూడు రోజులు జరిపి నాలుగో రోజు ఆనందాల నుంచి ఆధ్యాత్మికంలోకి వస్తారు. చాలా ఊళ్లలో గ్రామ దేవతలకు నైవేద్యాలు పెట్టి సంబరాలు జరుపుతారు. రంగు రంగు ముగ్గులకు స్వస్తి పలికి రథం ముగ్గులను ఇళ్లముందు వేసి పండుగను వీడ్కోలు పలుకుతారు.

## ప్రాణరక్షక సేవలకు గుర్తింపు



**పరకాల, జనవరి 14 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల పట్టడానికి చెందిన మంచికట్ల రమేష్ ప్రజాసేవలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. అంబులెన్స్ సేవల్లో పనిచేస్తూ అత్యవ సర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను కాపాడిన సేవలకు గుర్తింపుగా బుధవారం రోజున కరీంనగర్ జిల్లా ఆరోగ్య కేంద్రంలో గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్గా నియామకం పొందారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా అంకితభా వంతో సేవలందిస్తున్న రమేష్ ఈ నియామకం మరింత సేవావకాశాలకు దారి తీస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆయనను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కోరిన వరాలిచ్చే కోరమీసాల రాయుడికి వీర బోనం

- కొత్తకొండలో ఘనంగా శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు



**భీమదేవరపల్లి, జనవరి 14(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఉత్తర తెలంగాణకు ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. భోగి పండుగను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అరుణ యంత్ర పారాయణ,చండీ హోమాలను నిర్వహించారు. అనంతరం బుధవారం కడిపికొండ, దామెర ప్రాంతాలకు చెందిన శాలివాహనులు (కుమ్మరులు) తమ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శ్రీ స్వామివారికి వీర బోనాన్ని సమర్పించారు. నృత్యాలు చేస్తూ భక్తిపూర్వకంగా ఊరేగింపుగా వీర బోనాన్ని ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి అర్పించారు. ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకుంటే సకల బాధలు తొలగి కుటుంబాలకు శుభఫలితాలు కలుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత, ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ,ఆలయ కార్యనిర్వ హణాధికారి పి.కిషన్ రావు,ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆలేటి ఎల్లవ్వ జాతర

- ముస్తాబైన ఎల్లవ్వ ఆలయం
- హాజరు కానున్న 50 వేల మంది భక్తులు





**పాలకుర్తి, జనవరి 14(జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈ ప్రాంతంలో ఆలేటి ఎల్లవ్వ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేలా బమ్మెర గ్రామ పంచాయతీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అత్యంత భక్తి శ్రద్ధలతో 15న రాత్రి ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించి పూజలు ప్రారంభిస్తారు. 16న బోనాలు, పట్నాలు, శివసత్తుల పూనకాల నడుమ జాతర ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి. మండలంలోని బమ్మెర శివారులోని అయ్యంగారిపల్లి గ్రామ సమీపంలో గల ఆలయం వద్ద గ్రామస్తులు ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ మరుసటి రోజు జరిగే కనుమ రోజున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. అలేటి ఎల్లవ్వ తల్లిని దర్శించుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారు. సంతానం లేనివారు ఎల్లవ్వను దర్శించుకొని ఆలయ సమీపంలో ఉన్న తాటి చెట్టువద్ద వరంపడితే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. మహిళా భక్తులు వరం పడితే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. మహిళా భక్తులు వరం పట్టే తాటిచెట్టుపై నుండి పసుపు ముద్దలు, గవ్వలు పడుతాయని విశ్వాసంగా చెబుతున్నారు. ఈ తాటి చెట్టును గీతా కార్మికులు కల్లు గీయకుండా వదిలివేశారు. ఆలయానికి వచ్చే ఎల్లవ్వ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం తాటిచెట్టుకు కూడా పూజలు చేస్తారు. 16న తల్లికి బోనాలు, పట్నాలు వేసి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బోనాలతో పెద్ద ఎత్తున మహిలలు, శివసత్తుల పూనకాలతో ఆలయం మారుమోగుతుంది. ఈ జాతరకు 50 వేల మంది భక్తులు తరలివస్తారని నిర్వాహకులు చెబుతున్నారు.

**జాతరకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రాక**

ఆలేటి ఎల్లవ్వ జాతరకు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరవుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## శివాజీ నగర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**వరంగల్ ప్రతి నిధి, జనవరి 14 (జనం సాక్షి):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శివాజీ నగర్ గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. బుధవారం గ్రామ పార్టీ అధ్యక్షులు బోరాల లింగయ్య, ఉపాధ్యక్షులు బోళ్ల మల్లేష్ ప్రధాన కార్యదర్శి, బోళ్ల కుమార్ స్వామి, సహాయ కార్యదర్శి నార్లపురం యుగంధర్, కోశాధికారి రెడ్డి నరేష్, ప్రచార కార్యదర్శి. గుండెకారి సంజీవరావు, అధికార ప్రతినిధి రక్తమని రవి, కార్యవర్గ సభ్యులు మాలగాని రాజేశ్వరరావు లింగదారి ప్రవీణ్, మాలగని రాజు, మాలగాని సుమన్, బోళ్ల నరసింహ స్వామిని గ్రామ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లింగంపల్లి ఉమా రవీందర్. మాలగాని లక్ష్మీ సుబ్బారావు, మండల నాయకులు బుస్సారి రాజేశ్వరరావు, మాల గాని తిరుపతి, సుకినే శంకర్రావు, మాలగాని రాజు, మాలగాని రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు బట్టల పంపిణీ

**ములుగు,జనవరి13(జనం సాక్షి):** ములుగు జిల్లా ములుగు మండలం జగనన్న గూడెం బోడ రామయ్య గడ్డ గుత్తి కోయగూడెంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 8 గంటలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ (స్టేట్ బ్రాంచ్) అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ సూచనల మేరకు ములుగు జిల్లా కలెక్టర్ ములుగు జిల్లా ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టి.ఎస్.సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ. అప్పయ్య ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ అందించిన దుస్తులను 20 కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్,కోశాధికారి ఎస్.సతీష్,కార్యదర్శి సిహెచ్.రమేష్,ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు జి. మహిపాల్ రెడ్డి, ములుగు జిల్లా వాలెంటీర్స్ ఎస్.రవీందర్రెడ్డి, పింగిలి నాగరాజు.సర్పంచ్ ఈక కుమార్,గూడెం పెద్ద మాడవి లింగమూర్తి లతో గూడెంలో నివసిస్తున్న గుత్తి కోయలకు కుర్తాలు,పెట్టీకోట్లు,బ్లౌజ్లు, దుప్పట్లు,షార్ట్లు,పైజామాలు,ప్యాంటు, షర్టులు,ఇతర రకాల దుస్తులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ ఏ.అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ గుత్తి కోయగూడాలను అభివృద్ధి చేసే దిశలో వారికి అవసరమగు సామాగ్రిని వస్తువులను అందజేస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి వివరించారు.అనారోగ్యంగా ఉన్న మహిళను పరీక్షించి త్వరగా ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స అందజేయాలని గూడెం పెద్ద కు తెలియజేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులతోపాటు గొట్టి కోయ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్



**పెంచికల్ పేట్, జనవరి, 14(,జనంసాక్షి) :** పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న, పారిశుధ్య, కార్మికులకు సంక్రాంతి పండుగ కానుకగా, నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఎల్కపల్లి సర్పంచ్ భక్తు. రాంచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,పారిశుద్ధ కార్మికుల రుణం ఎప్పటికీ తీర్చుకోలెమని వారి కష్టం వర్ణనాతీతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా కళ్యాణం మహోత్సవం

**వరంగల్ ఈస్ట్, జనవరి 14 (జనం సాక్షి) :** శ్రీ ఆది మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం టీచర్స్ కాలనీ గణేష్ నగర్ నందు సర్వమంగళ కారకుడైన శ్రీమన్నారాయణ ని అనంత కృపతో ధనుర్మాస పుణ్యకాలంలో భక్తుల కాలనీవాసుల దాతల సహకారంతో ప్రతిరోజు నియమనిష్ఠలతో భక్తి భావంతో గత నెల రోజులుగా తిరుప్పావై పటణము, మంగళ హారతులు, విశిష్ట విశేష అర్చనలు, భక్తి పూర్వక గీతాలతో, భజనలతో అత్యంత ఆనందోత్సాహాల నడుమ భక్తిశ్రద్ధలతో కళ్యాణకారకుడైన ఆ శ్రీరంగనాధుని లో భక్తితో ఐక్యమైన శ్రీ గోదాదేవి అమ్మవారి పాశురాలైన తిరుప్పావైని భక్తిశ్రద్ధలతో నివేదన జరిగినది. అదేవిధంగా ఈ మాసంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి శివముక్కంటి ఏకాదశి అధ్యయనోత్సవాలు మరియు నీరాటోత్సవములు కూడారై వంటి విశిష్ట పుణ్య కార్యక్రమాలు భక్తుల సేవకుల దాతల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నది. ఇట్టి ధనుర్మాసంలో నిర్వహించే చివరి ఘట్టమైన భోగిసంక్రమణ సందర్భంగా అత్యంత పవిత్రమైన పుణ్యప్రదమైన గోదా కళ్యాణ మహోత్సవం పండితుల వేదగోషల మధ్య నిర్వహించడానికి ఏర్పాటు చేయడమైనది. మకర సంక్రాంతి శుభ సందర్భంగా భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి కి తైలాభిషేకం అవిజ్ఞాం ప్రజంతే పూర్వపాలకహా అంటే ఈ మాసము చిత్రగుప్త యమధర్మరాజుకి సంబంధించిన రోజులు . కావున



ప్రతి పుణ్యస్త్రి తమ భాగస్వామి సుభిక్షంగా ఆరోగ్యంగా ఉండాలని మృత్యుంజయుడైన ఆ పరమశివునికి ప్రత్యేక విశిష్ట అర్చనలు జరుపుతారు ఈ కార్యక్రమానికి మంగళవారం సాయంత్రం రుద్రాంశ సంభూతుడైన శ్రీ ఆంజనేయ స్వామికి ఇష్టమైన సింధూరంతో మల్లికార్జున స్వామి కి సుగంధ తైలాలతో అభిషేకం నిర్వహించారు రుద్రాంశ సంభూతుడైన ఆంజనేయ స్వామి పరమశివుని ఆవాహన చేసి తమలపాకులు, బద్రి పలాలతో తనకు అత్యంత ఇష్టమైన సింధూరంతో అభిషేకం నిర్వహించటం విశేషం ఈ సందర్భంగా ఉదయం శ్రీ శివ పంచాయతన ఆలయ పురోహితులు శ్రీమాన్ చెప్పల వెంకటేశ్వర్లు భక్తులతో అష్టోత్తర సంపుటిత నామాలు శివనామాలతో ప్రత్యేక అర్చనలు కావించారు ఉదయం ఎనిమిది గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం గోవింద నామ శత సహస్ర నామస్మరణ శ్రీ వేంకటేశ్వర స్తోత్రం తో ఆలయ ఆవరణం స్వామివారి నామస్మరణతో నామస్మరణతో మారుమ్రోగింది ఉదయం 9 గంటలకు శ్రీమతి బొల్లం మాధవి గారి ఆధ్వర్యంలో పిల్లలచే భక్తి గీతాలాపన మరియు 9 45 నిమిషాలకు రాష్ట్రస్థాయిలో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన వంగపల్లి నగీషా రుహిక స్వామి చే పద కవితా పితామహుడు అన్నమయ్య భక్తి గీతాలాపనకు నృత్య నివేదన గావించనైనది. ఉదయం 10 :40 నిమిషాల నుండి అత్యంత విశిష్టమైన గోదా కళ్యాణ మహోత్సవం ఆలయ పురోహితులు శ్రీమాన్ వెలగలేటి రవికుమార్ ఆచార్యులు, శ్రీ చెప్పెల వెంకటశర్మ మరియు వంశీకృష్ణలు, ముఖేష్ తివారి లా వేద ఘోషల, భక్తుల గోవింద నామాల నడుమ పవిత్ర శ్రీరంగనాధుని కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా భక్తుల మనస్సు పారవశ్యంతో నిండగా వైభవంగా నిర్వహించనున్నది అనంతరం స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన నెయ్యితో తయారుచేసిన పాయసం మరియు కదంబ వంటి విశిష్ట నివేదనలతో భక్తులందరికీ మహాన్న ప్రసాదం, తీర్థ గోష్టి మంగళ శాసనములు రుత్వికులు చేయనైనది . ఈ సందర్భంగా ధనుర్మాసంలో నెల రోజులుగా జరుగుతున్న విశిష్ట కార్యక్రమాలకు భక్తితో వెన్నంటి ఉండి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించుటలో సహకరించిన కాలనీవాసులకు, భక్తులకు, దాతలకు, సేవకులకు, ఆలయ కమిటీ కోరల్ల దామోదర్ రెడ్డి, శ్రీ కల్లూరి రాఘవులు, బొట్లమోహన్ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం
- సీనియర్ నాయకులు డాక్టర్ రాజారమేష్

**రామకృష్ణాపూర్, జనవరి 14(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలోనే అభివృద్ధి చెందిందని సీనియర్ నాయకులు డా. రాజరమేష్ అన్నారు. కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి శ్వేత పత్రాలను స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి బుధవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. కేసీఆర్ పాలనలోనే గడప గడపకు సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి గడ్డం వివేక్ క్యాతనపల్లికి చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవాచేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్మశాన వాటిక, కమ్యూనిటీ భవనాలు, మహిళా భవనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య పూర్వకంగా నిలిపివేయడం దారుణమన్నారు. మంత్రి వివేక్ హయంలో క్యాతనపల్లి కన్నీరు పెడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మేడిపల్లి సత్యం, మాజీ కౌన్సిలర్లు మల్లయ్య, మహేష్, తిరుపతి, అనిల్ రావు, నాయకులు సత్తయ్య, రాజు, కుమార్, భూమయ్య, ఓదెలు, సతీష్, చంద్రకిరణ్, రాజేందర్, అరుణ్ రిషి పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ ముగ్గులు పోటీలు

**సారంగాపూర్,జనవరి14(జనం సాక్షి):** సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామం శాంతినగర్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలు బుదవారం శాంతినగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలతో పాటు పలు క్రీడలు ఆడించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉప సర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్లు సాయి కృష్ణ, స్వరూప, విజయ, జాదవ్ నారాయణ, వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పరిపాలనలో అభివృద్ధి తప్ప ఇప్పుడు జరిగిందేమీ లేదు :రెడ్యానాయక్

**మరిపెడ, జనవరి 14 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పరిపాలనలో అభివృద్ధి తప్ప ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిందేమీ లేదనీ బిఆర్ఎస్ పార్టీ మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని డోర్నకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. బుధవారంమున్సిపాలిటీ కేంద్రంలోని అంగడి ఆవరణంలోమహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ గుడిపూడి. నవీన్ రావ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగనుపురస్కరించుకునిమహిళలకుముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులో పోటీలలో గెలుపొందిన మాచర్ల. యశ్వశ్రీ మొదటి బహుమతి 5116, రెండవ బహుమతి జాటోతు. సునీత 3 116, మూడవ బహుమతి ఎదులాపురం ఐశ్వర్య 2116 రూపాయలు బహుమతులు అందజేశారు.

## క్రీడా పోటీలు స్ఫూర్తి దాయకంగా నిలవాలి

- చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి

**చెన్నారావుపేట, జనవరి 14 ( జనం సాక్షి) :** చెన్నారావుపేట గ్రామంలో చెన్నారావుపేట గ్రామ యువత ఆధ్వర్యంలో సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య సహకారంతో పిట్టల విజయ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో అమీనాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ జట్టు విజయం సాధించగా, చెన్నారావుపేట గ్రామానికి చెందిన పవన్ జట్టు రన్నారప్ గా నిలిచింది. ఈ క్రికెట్ పోటీల్లో బెస్ట్ బౌలర్ గా విజయ్, బెస్ట్ బ్యాట్స్మెన్ గా యాకూబ్ నిలిచి బహుమతులు అందుకున్నారు. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి, సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా పోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని యువత క్రీడల్లో ముందుండాలని, అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలను మరియు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా సమాజంలో యువత ప్రాముఖ్యతను సైతం వివరించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య మాట్లాడుతూ చెన్నారావుపేట గ్రామ యువత ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండటం మంచి పరిణామం అని ఎటువంటి కార్యక్రమానికైనా



పోలీసులకు తమ సహకారాన్ని అందిస్తామని వారు అన్నారు. మొదటి బహుమతి పదివేల రూపాయల నగదు అందించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండో బహుమతిని పిట్టల విజయ జ్ఞాపకార్థం అతని కుమారుడు కుమారస్వామి ఐదువేల రూపాయల నగదును రెండో బహుమతిగా విజేతలకు అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అంతేకాకుండా బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బహుమతులను గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహించిన చెన్నారావుపేట గ్రామ యువత సభ్యులు ధీరజ్, సాయి వరుణ్, రోహిత్, రాకేష్, సామ్యూల్, సందీప్ కుమార్, డాన్ రాజు, కుశల్, సంతోష్ లను ఎస్ఐ రాజేష్ రెడ్డి మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేసిన నల్లగుంట గ్రామ పెద్దలు



**ములుగు/వెంకటాపూర్,జనవరి14(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోనీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు ఉపసర్పంచ్ మోరె లింగస్వామి కలిసి జనం సాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.దీనిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు మరియు అధికారులకు వారధిగా ఎప్పటికప్పుడు సమాచారం అందించే పత్రిక జనం సాక్షి దినపత్రిక అని అన్నారు.జనం తో కలిసి జనాల సమస్యల మీద ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలకు వెలికి తీసే పత్రిక జనం సాక్షి దినపత్రిక అని అన్నారు.గ్రామ పెద్దలు అందరు కలిసి జనం సాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్,ఉప సర్పంచ్ మోరే లింగస్వామి,గ్రామ పెద్దలు మండల వెంకట రమణ రెడ్డి,పిన్ రెడ్డి రాజిరెడ్డి,సాద రమేష్ ఇటీకాల భాస్కర్,బండి నర్సయ్య,4వ వార్డ్ మెంబర్ పొనగంటి రవి,గౌడ సంఘం పెద్ద మనిషి బుర్ర సదానందం గౌడ్,బుర్ర అశోక్ గౌడ్,బుర్ర సురేష్ గౌడ్, నారగని రాజు, పసుల వంశీ, బొచ్చు శంకర్, బొమ్మకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడోత్సవాలు యువత ఐక్యతకు శారీరధారుఢనికి దోహదం

- మర్రిపల్లిలో గ్రామీణ క్రీడలు ప్రారంభం
- ఎస్సై రావుల రణధీర్ రెడ్డి...
- ఎన్నారై శానబోయిన రాజ్ కుమార్...



**వరంగల్ ప్రతినిధి, జనవరి 14 (జనం సాక్షి) :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు బాలబాలికల్లో, యువతి యువకులను ఐక్యంగా ఉండడానికి వారిలో శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలిగించడానికి క్రీడోత్సవాలు దోహదపడతాయని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి ఎన్నారై శానమైన రాజకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో పొన్నాల సంజీవరెడ్డి జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు పొన్నాల గణేష్ సౌజన్యంతో క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి యువతి యువకుల్లో శారీరక దారుణ్యానికి క్రీడలు దోహదపడతాయని వారన్నారు.పిల్లల క్రీడలు ఆడడం వలన శారీరక మానసిక మేధోశక్తి పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శాన బోయిన రాజు కుమార్, గ్రామ సర్పంచ్ డ్యాగం సుజాత, వార్డ్ మెంబెర్స్, మాజీ సర్పంచ్ స్వామి, యూత్ ఫర్ స్వచ్ దుగ్గొండి కన్వీనర్ అంబీరు రమేష్, ఎరుకల ప్రశాంత్, సాయి వర్ధన్ పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

**శాయంపేట, జనవరి 14 ( జనం సాక్షి) :** శాయంపేట వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మండల కేంద్రంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పరకాల రఘు, ఉపాధ్యక్షులుగా అరి కిల్ల దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా బంక రమేష్ , కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన పరకాల రఘు మాట్లాడుతూ... అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్‌ను నిత్య జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కోరారు. చాలా మంది చిన్న వయస్సులోనే బీపీ, షుగర్, థైరాయిడ్ బారిన పడుతున్నారని, కాబట్టి ప్రతిరోజు ఉదయం వాకింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఎన్నిక కాబడిన వాకింగ్ కమిటీకి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ , ఎస్సై పరమే శ్వర్, స్థానిక సర్పంచ్ ఉమా రవి పాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.